క్లుప్తంగా

గోదాదేవికి ప్రత్యేక పూజలు

తిరువూరు: స్థానిక శ్రీరా జ్యలక్ష్మి సమేత రంగనాయకస్వామి ఆలయంలో శనివారం గోదాదేవి తిరు నక్షత్రం సందర్భంగా ప్ర త్యేక పూజలు నిర్వహించారు. గోదాదేవి అమ్మ వారికి తెల్లవారుజామున అష్టోత్తర శతనామాలతో పూజాదికాలు నిర్వహించి పట్టువస్త్రాలు సమర్పించారు. భక్తులు తిరుప్పావై, విష్ణు సహస్రనామార్చన పఠించారు. ఆలయ ధర్మకర్త రంగారావు పర్యవేక్షణలో భక్తులకు ప్రసాద వితరణ చేశారు. కోదండ రామాలయంలో కూడా గోదాదేవి తిరు నక్షత్ర విశేష కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త సోమవరపు సత్యనారాయణ, కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

క్రమశిక్షణతో విద్యనభ్యసించాలి

మైలవరం: విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించాలని ఎంఈఓ నరసింహారావు తెలిపారు. మైలవరం శ్రీలీలావతి గిరిజన పాఠశాలను ఎంఈఓ శనివారం సందర్శించి, రికార్డులు తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలను, యూనిఫామ్ దుస్తులు అందజేశారు. పాఠశాల హెచ్ఎం లక్ష్మీనారాయణ, కార్యదర్శి రాధాకుమారి పాల్గొన్నారు.

ర్యాలీ కార్యక్రమానికి తరలివెళ్లిన నాయకులు

విస్సన్నపేట: గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం 200 రోజులు పూర్తయిన సందర్భంగా ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి ఆధ్వర్యంలో తిరువూరులో నిర్వహించిన ర్యాలీ కార్యక్రమానికి మండలం నుంచి వైఎస్సార్ సీపీ నాయకులు శనివారం భారీగా తరలి వెళ్లారు. వెళ్లిన వారిలో ఎంపీపీ మెర్సీవనజాక్షి, జెడ్పీటీసీ సభ్యుడు లోకేశ్వరరెడ్డి, సర్పంచ్ నాగమల్లేశ్వరి, కేడీసీసీబీ డైరెక్టర్ భూక్యా రాణి, సచివాలయ కన్వీనర్ల మండల కన్వీనర్ శివబాజీ, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు కుటుంబరావు తదితరులు ఉన్నారు.

ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసుకోండి

నూజివీడు : పీఎం యశస్వి ఉపకార వేతనాలకు 9వ తరగతి నుంచి ఇంటర్ ద్వితీయ సంవత్సరం వరకు చదువుతున్న బీసీ, ఈబీసీ, సంచార జాతులకు చెందిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ఏబీసీబ్ల్యూఓ శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత కలిగిన వారు ఆగస్టు 10వ తేదీలోగా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. దరఖాస్తుదారులకు సెప్టెంబరు 29న పరీక్ష నిర్వహిస్తారని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రుల వార్షికాదాయం రూ.2.50 లక్షలు దాటకూడదని పేర్కొన్నారు. వివరాలకు వైఈటీ.ఎన్టీఏ.ఏసీ.ఇన్ వెబ్సైట్ను సందర్శించాలని తెలిపారు.

మూడు రంగుల జెండాతో దేశానికి గుర్తింపు

మునుమూరు: మూడు రంగుల మన జాతీయ జెండా రూప కల్పనతోనే ప్రపంచ దేశాల నడుమ మన దేశానికి మంచి గుర్తింపు లభించిందని జెడ్పీటీసీ సభ్యుడు డా.వరికూటి ప్రతాప్ పేర్కొన్నారు. మండలంలోని లోపూడి ఆశ్చర్య పాఠశాలలో జాతీయ జెండా స్వీకరణ 75వ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మన తెలుగు తేజం పింగళి వెంకయ్య రూపొందించిన మూడు రంగుల జెండాను భారత రాజ్యాంగ సభ జాతీయ జెండాగా స్వీకరించిన రోజును ప్రతిఒక్కరూ తెలుసుకోవాలన్నారు.

పేదరిక నిర్మూలనే ప్రభుత్వ ధ్యేయం

ఎంపీ అయోధ్య రామిరెడ్డి

తిరువూరు: రాష్ట్రంలో పేదరిక నిర్మూలనే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని రాజ్యసభ సభ్యుడు అయోధ్య రామిరెడ్డి అన్నారు. తిరువూరు నియోజకవర్గంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం 200 రోజులు పూర్తయిన సందర్భంగా అయ్యప్పస్వామి గుడినుంచి బోస్ సెంటరు వరకు వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో ప్రదర్శన అనంతరం బహిరంగ సభ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రామిరెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ఎప్పుడూ పేదల సంక్షేమం, అభ్యున్నతి కోసం పాటుపడుతుందన్నారు. టీడీపీ, జనసేన నాయకులు కోర్టుల ద్వారా సంక్షేమ పథకాల అమలుకు అడ్డుతగులుతున్నాయని, ముఖ్యమంత్రి పేదలకు రాజధాని ప్రాంతంలో నివేశనస్థలాలిచ్చి ఇళ్లు మంజూరు చేస్తుంటే చూసి ఓర్వలేకపోతున్నారని విమర్శించారు. తిరువూరు నియోజకవర్గం వైఎస్సార్ సీపీకి మొదటినుంచి కంచుకోటగా ఉందన్నారు. ప్రజల ఆశీస్సులు సీఎంకు ఎల్లప్పుడూ ఉండాలని అన్నారు. ఎమ్మెల్యే రక్షణ నిధి మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి సంక్షేమ పథక లబ్ధిదారుని కలిసి వారికి అందుతున్న పథకాల వివరాలు తెలియజేశామన్నారు. పార్టీలకతీతంగా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలతో ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి అధికసంఖ్యలో కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు. మాజీ మంత్రి, ఎన్టీఆర్ జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వెలంపల్లి శ్రీనివాసరావు, పార్టీ పరిశీలకుడు మర్రి రాజశేఖర్, జెడ్పీ చైర్పర్సన్ హారిక, కేడీసీసీ చైర్మన్ నాగేశ్వరరావు, తిరువూరు, గంపలగూడెం, ఏకొండూరు, విస్సన్నపేట మండలాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీ అయోధ్య రామిరెడ్డి, పక్కన మర్రి రాజశేఖర్, ఎమ్మెల్యేలు వెలంపల్లి, రక్షణనిధి తదితరులు

సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు

తిరువూరు: నియోజకవర్గంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శనివారంతో ముగిసింది. స్థానిక రాజుపేట రెండో వార్డులో చివరి రోజు ఎమ్మెల్యే రక్షణనిధి పలువురు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వారికి ఇప్పటివరకు అందిన పథకాల వివరాలను తెలియజేశారు. గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహణలో తనకు సహకరించిన అధికారులకు, ప్రజాప్రతినిధులకు, వైఎస్సార్ సీపీ నాయకులకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియజేశారు. 200 రోజుల పాటు 77 సచివాలయాల పరిధిలో ఈ కార్యక్రమం నిర్వహించామని, ప్రభుత్వం ఈ కార్యక్రమంలో గుర్తించిన సమస్యల పరిష్కారానికి రూ.15 కోట్లు కేటాయించిందని ఎమ్మెల్యే వెల్లడించారు. నగరపంచాయతీ చైర్పర్సన్ గత్తం కస్తూరిబాయి, వైస్ చైర్పర్సన్లు విజయలక్ష్మి, వెంకటేశ్వరి, కౌన్సిలర్లు పరసా శ్రీనివాసరావు, తంగిరాల వెంకటరెడ్డి, పరసా సత్యనారాయణ, మూడు దుర్గారావు, మోదుగు ప్రసాదరావు, ఇనపనూరి చిన్నారి, పాలం రమాదేవి, కే సుందరకుమార్, పసుపులేటి శేఖర్బాబు, ఏరువ ప్రకాష్రెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు యరమల రామచంద్రారెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు మోహనరెడ్డి, సత్యనారాయణ, సీతారామారావు, ఆదినారాయణ, శ్రీనివాసరావు పాల్గొన్నారు.



సంక్షేమపథకాల బ్రోచర్ను అందజేస్తున్న ఎమ్మెల్యే రక్షణనిధి

చంద్రబాబు మాయమాటలను ప్రజలు నమ్మరు

ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు

నూజివీడు: ఎన్నికలు సమీపిస్తుండటంతో ప్రజలను మాయమాటలతో మరోసారి మభ్యపెట్టి అధికారంలోకి రావాలని చూస్తున్న చంద్రబాబును ప్రజలెవ్వరూ నమ్మడం లేదని ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు అన్నారు. మండంలోని తక్కులూరులో శనివారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని 1,034 సర్టిఫికెట్లను సంబంధిత లబ్ధిదారులకు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక బడుగుల అభ్యున్నతే లక్ష్యంగా నవరత్నాల పథకాలను అమలు చేయడమే కాకుండా, ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేశారన్నారు. ఈ నాలుగున్నరేళ్లలో తుక్కులూరు గ్రామస్తులకు వివిధ సంక్షేమ పథకాల ద్వారా రూ.14.13 కోట్ల సొమ్మును ప్రభుత్వం అందజేసిందన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలందరూ వైఎస్ జగన్మోహన్రెడ్డికి అండగా ఉండి మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. అనంతరం 38 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే ప్రతాప్ చేతులమీదుగా వన్టైమ్ సెటిల్మెంట్ పట్టాలను అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ యల్లారావు, సర్పంచ్ బుజ్జి, ఎంపీడీఓ వీఏ విజయకుమార్, వైఎస్సార్ సీపీ నాయకులు నాని, హెచ్ఓ హేమ పాల్గొన్నారు.

1482 సర్టిఫికెట్ల అందజేత

ఆగిరిపల్లి (నూజివీడు): ఆగిరిపల్లిలోని సచివాయం-2 వద్ద శనివారం జగనన్న సర్క్ష కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులకు 1,482 సర్టిఫికెట్లను అందజేశారు. మండల ప్రత్యేకాధికారి వెంకటరత్నం ఆగిరిపల్లి, అమ్మవారిగూడెం సర్పంచ్లు లక్ష్మి, కొండలరావు పాల్గొన్నారు.

అర్హులకు సంక్షేమ పథకాలు

చాట్రాయి: పేదలను ఆర్థికంగా నిలబెట్టేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి సంక్షేమ పథకాలు అందచేస్తున్నారని ఏపీ కోఆపరేటివ్ యూనియన్ రాష్ట్ర చైర్మన్ దేశిరెడ్డి రాఘవరెడ్డి స్పష్టం చేశారు. మండలంలోని పోతనపల్లి సచివాలయంలో శనివారం నిర్వహించిన జగనన్న సురక్ష శిబిరంలో ఆయన ట్లాడారు. అనంతరం 750 మందికి 11 రకాల ధ్రువీకరణ పత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ లంకా నిర్మల, సర్పంచ్ సావిత్రి, తహసీల్దార్ విశ్వనాథరావు, ఎంపీడీఓ దుర్గా ప్రసాదు పాల్గొన్నారు.

అర్హులకు ధ్రువీకరణపత్రాల పంపిణీ

తిరువూరు: మండలంలోని వామకుంట్లలో శనివా రం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో 733 మందికి వివిధ ధ్రువీకరణపత్రాలను ఎంపీపీ గద్దల భారతి అందజేశారు. ఆధార్ క్యాంపులో తమ కార్డుల సవరణలు చేయించుకున్న పలువురికి కొత్త కార్డులు అందజేశారు. ఎంపీటీసీ సభ్యురాలు బుచ్చ మ్మ, ఇన్చార్జి ఎంపీడీఓ నాగేశ్వరరావు, వైఎస్సార్ సీపీ నాయకులు రాం మోహన్రావు, బాబు పాల్గొన్నారు.



తుక్కులూరులో సర్టిఫికెట్లను అందజేస్తున్న ఎమ్మెల్యే వెంకట ప్రతాప్ అప్పారావు



తిరువూరు మండలం వామకుంట్లలో సర్టిఫికెట్ల పంపిణీ

2,427 సర్టిఫికెట్ల పంపిణీ

తునికిపాడు/ఆర్లపాడు(గంపలగూడెం): గంపలగూడెం మండలం తునికిపాడు, ఆర్లపాడు సచివాలయాల్లో శనివారం జగనన్న సురక్ష క్యాంపులను విజయవంతంగా నిర్వహించారు. ఆయా క్యాంపులలో 2,427 మంది దరఖాస్తుదారులకు అవసరమైన సర్టిఫికెట్లు ఇతర సేవలను ఉచితంగా అధికారులు, ప్రజా ప్రతినిధులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ త్రివేణి, ఎంపీటీసీ సభ్యురాలు మరియమ్మ, ఎంపీడీఓ వై పిచ్చిరెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు నరసింహారావు, వెంకటరెడ్డి, కృష్ణ, ఎంఈఓ నరసింహారావు పాల్గొన్నారు. తునికిపాడులో నిర్వహించిన క్యాంపులో సర్పంచ్ మాధవి, ఎంపీటీసీ సభ్యురాలు విజయమ్మ పాల్గొన్నారు.

పకడ్బందీగా ఈ-క్రాప్ నమోదు

ఏడీ శ్రీనివాసరావు

జూపూడి(ఇబ్రహీంపట్నం): పంట పొలాల్లో ఈ-క్రాప్ నమోదు పకడ్బందీగా నిర్వహించాలని మైలవరం వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు శ్రీనివాసరావు అన్నారు. జూపూడి రైతుభరోసా కేంద్రంలో మైలవరం డివిజన్ స్థాయి గ్రామ వ్యవసాయ సహాయకులకు ఈ-క్రాప్ నమోదుపై శనివారం అవగాహన సదస్సు జరిగింది. ఆయన మాట్లాడుతూ జియో కో-ఆర్డినేటర్స్ వ్యవసాయ పంటపొలాలు ఫొటో తీయించాలన్నారు. సాగవుతున్న సర్వే నంబర్లు వ్యవసాయ అధికారులు వీఏఏలకు కేటాయించి నమోదు చేసేలా చూడాలన్నారు. ఏఓలు డి.శైలజ, సంధ్యారాణి, రామ్కుమార్ పాల్గొన్నారు.

ఈ-పంట నమోదు చేయాలి

తిరువూరు: ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనందున ప్రతి రైతు పొలంలో వేసే పంటనూ ఈ-పంటలో నమోదు చేయాలని తిరువూరు సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు కెనడీ సూచించారు. స్థానిక వ్యవసాయ శాఖ కార్యా లయంలో శనివారం తిరువూరు, గంపలగూడెం, ఏకొండూరు మండలాల్లోని గ్రామ వ్యవసాయ సహాయకులు, వ్యవసాయాధికారులు, రైతు భరోసా కేంద్ర సిబ్బందికి పంట నమోదుపై శిక్షణ ఇచ్చారు. ఉద్యానవన, వ్యవసాయాధికారులు టిప్పు సుల్తాన్, పద్మ, వెంకటేశ్వర్లు, సాయిశ్రీ, సోహెల్ బాషా, ఏ ఎస్వో అక్బర్ భాషా, ఏఈఓలు పాల్గొన్నారు.

విస్సన్నపేటలో..

విస్సన్నపేట: క్షేత్రస్థాయి సిబ్బంది వీఆర్వో, గ్రామ సర్వేయర్ సహకారంతో ఈ-పంట నమోదు చేయాలని ఏఓ రాజ్యలక్ష్మి అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో గ్రామ రెవిన్యూ అధికారులు, వ్యవసాయ, ఉద్యాన సహాయకులకు ఖరీఫ్ 2023 సీజన్కు సంబంధించి ఈ-పంట నమోదుపై శనివారం శిక్షణ ఇచ్చారు. తహసీల్దార్ చంద్రశేఖర్, హెచ్ఓ నరేంద్రకుమార్, ఏఎస్ఓ దయానంద్, డీటీ విజయభాస్కర్ పాల్గొన్నారు.

ఎంఐజీ లేఅవుట్ ప్లాట్ల కోసం రిజిస్ట్రేషన్ చేసుకోండి

నూజివీడు : పట్టణ పరిధిలోని మామిడి పరిశోధన స్థానం పక్కనే ఉన్న 40.78 ఎకరాల్లో మొత్తం 393 ప్లాట్లతో ఎంఐజీ లేఅవుట్ను సీఆర్డీఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ సయ్యద్ అబ్దుల్ రషీద్ తెలిపారు. ఈ లేవుట్లో 150 చదరపు గజాలు, 200 చదరపు గజాలు, 240 చదరపు గజాల విస్తీర్ణంతో ప్లాట్లను రూపొందిస్తున్నారని, గజం రేటు రూ.8,500గా నిర్ణయించడం జరిగిందన్నారు. దరఖాస్తుదారులు ఆగస్టు 19వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు దరఖాస్తులను ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. వివరాలకు 95427 95731లో సంప్రదించాలని కోరారు.

ప్రత్యేక లోక్అదాలత్లో 11 కేసుల పరిష్కారం

నూజివీడు : పట్టణంలోని 15వ అదనపు జిల్లా కోర్టులో శనివారం నిర్వహించిన ప్రత్యేక లోక్ అదాలత్లో 11 కేసులు పరిష్కారమయ్యాయి. 15వ అదనపు జిల్లా జడ్జి, మండల న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ నాగశైలజ అధ్యక్షతన నిర్వహించిన లోక్అదాలత్లో మోటారు ప్రమాదాల కేసులు, భూసేకరణ వివాదాల కేసులను పరిష్కరించారు. ఇందులో ఎంపీటీపీ కింద రూ.7 లక్షలు నష్టపరిహారంను చెల్లించడంతోపాటు క్రిమినల్ కేసులు పరిష్కరించారు. సీనియర్ సివిల్ జడ్జి పెదఖాసిం, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీనివాసరావు, స్పెషల్ మెజిస్ట్రేట్ కృష్ణమూర్తి పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన

ఇబ్రహీంపట్నం: స్థానిక బ్రిలియంట్స్ హైస్కూల్లో విద్యార్థుల్లో ప్రేరణపై (మోటివేషన్) అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు. అమెరికాకు చెందిన సాఫ్ట్వేర్ ఆర్కిటెక్ట్ టీఎస్ఎస్ శ్రీకాంత్ విద్యార్థులు ఎలా చదవాలి, లక్ష్యం ఎలా చేరుకోవాలి, అనుకున్నది ఎలా సాధించాలనే అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సీతారామయ్య, ప్రిన్సిపాల్ ఎస్.శ్రీకాంత్వర్మ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయేతర సేవలు వినియోగించుకోవాలి

ఎమ్మెల్యే రక్షణనిధి

తునికిపాడు(గంపలగూడెం): కృష్ణాజిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఆధ్వర్యంలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల ద్వారా చేపడుతున్న వ్యవసాయేతర సేవలను ప్రజలు వినియోగించుకోవాలని తిరువూరు ఎమ్మెల్యే రక్షణనిధి తెలిపారు. గంపలగూడెం మండలం తునికిపాడులో ప్రాథమిక వ్యవసాయపరపతి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పెట్రోల్ బంక్ను, పెనుగొలనులో రూ. 22లక్షలతో నిర్మించిన సొసైటీ గోదామును ఆయన శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం రైతుల ప్రయోజనం కోసం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు కావాల్సిన సూచనలు, సలహాలు సిబ్బందిచే అందజేస్తున్నామన్నారు. కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్ భూక్య రాణీ, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షులు వెంకటేశ్వరరావు, గంపలగూడెం, విస్సన్నపేట ఎంపీపీలు శ్రీలక్ష్మి, వనజాక్షి, జెడ్పీటీసీ సభ్యుడు శామ్యూల్, సొసైటీల అధ్యక్షులు చిన్న పిచ్చయ్య, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.



పెట్రోల్ బంకును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రక్షణనిధి

చిన్నారులకు పౌష్టికాహారం ఇవ్వాలి

మైలవరం: చిన్నారులకు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం అందించాలని, పిల్లల బరువు ఎప్పటికప్పుడు నమోదు చేయాలని ఎన్టీఆర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ సుహాసిని అంగన్వాడి సిబ్బందికి సూచించారు. మైలవరం తారక రామానగర్లోని అంగన్వాడీ కేంద్రం, ఎంపీయూపీ పాఠశాలను శనివారం డీఎంహెచ్ఓ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మెనూ ప్రకారం పిల్లలకు మధ్యాహ్న భోజనం అందించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ ఇందుమతి, యూనివర్సల్ ఇమ్యునైజేషనల్ ప్రోగ్రామ్ అధికారి అమృత, చంద్రాల పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ ఆర్.నరేష్, డాక్టర్ శిరీష తదతరులు పాల్గొన్నారు.

రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

భవానీపురం(విజయవాడపశ్చిమ): గొల్లపూడి సెక్షన్ పరిధిలోని 11 కేవీ వాసవి ఫార్మా ఫీడర్, 11కేవీ అయ్యప్ప స్వామి టెంపుల్ లైన్ల మరమ్మతులలో భాగంగా కొన్ని ప్రాంతాల్లో సోమవారం విద్యుత్ సరఫరాకు రెండు గంటలపాటు అంతరాయం కలుగుతుందని ఏపీ సీపీడీసీఎల్ కార్యనిర్వాహక ఇంజినీర్ బీవీ సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం ఎనిమిది నుంచి 10 గంటల వరకు ట్రిబుల్ఎస్ కాలనీ ఏరియా, వస్తలత కాలనీ ఏరియా, రాధామాధవ్ టింబర్ డిపో ఏరియా, మధుసూదన టింబర్ డిపో ఏరియా, హెడ్ పోస్టాఫీస్ ఏరియా వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు.

ఓటర్ల జాబితా పారదర్శకంగా తయారు చేయాలి

జెడ్పీ సీఈఓ జ్యోతిబసు

భవానీపురం(విజయవాడపశ్చిమ): బూత్ లెవెల్ అధికారులు (బీఎల్ఓలు) సమగ్రంగా డోర్ టు డోర్ సర్వే వెరిఫికేషన్ చేసి ఓటర్ల జాబితాను పారదర్శకంగా తయారు చేయాలని ఉమ్మడి కృష్ణాజిల్లా జెడ్పీ సీఈఓ జ్యోతిబసు అన్నారు. విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని పోలింగ్ స్టేషన్ 261 పరిధిలో శనివారం నిర్వహించిన ఓటర్ల సర్వేను ఆయన పర్యవేక్షించారు. ఆయన మాట్లాడుతూ ఓటర్ల జాబితా తయారీలో బీఎల్ఓల పాత్ర కీలకమని, డోర్ టు డోర్ వెరిఫికేషన్ను పక్కాగా నిర్వహించాలన్నారు. ఆగస్టు 21 వరకు బూత్ స్థాయి అధికారులు డోర్ టు డోర్ సర్వే వెరిఫికేషన్ ద్వారా ఓటర్ల జాబితాను పరిశీలిస్తారని తెలిపారు. రూరల్ తహసిల్దార్ పీ జాహ్నవి, ఎంపీడీఓ శేషగిరిరావు పాల్గొన్నారు.

మైలవరంలో..

మైలవరం: మైలవరం గ్రామంలో ఇంటింటి ఓటర్ల సర్వే పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు తహసీల్దారు ముత్యాల శ్రీనివాస్ తెలిపారు. మైలవరంలో బూత్ లెవెల్ అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి శనివారం ఇంటింటి సర్వే నిర్వహించారు. బూత్ లెవెల్ అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని విజయంతం చేయాలి

నూజివీడు: నూజివీడు నియోజకవర్గ పరిధిలో ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని డీవైఈఓ ఎం.సేవియా అన్నారు. పట్టణంలోని ఎస్ఆర్ఆర్ హైస్కూల్లో శనివారం నిర్వహించిన సమావేశంలో డీవైఈఓ మాట్లాడుతూ 17 ఏళ్లు పైబడిన బాలురు, బాలికలు దీనిలో పాల్గొంటారని, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, బ్యాడ్మింటన్, క్రికెట్ క్రీడల్లో పోటీలు ఉంటాయన్నారు.

పాఠ్యపుస్తకాల పంపిణీ

ఏ.కొండూరు: మండలంలోని పోలిశెట్టిపాడు, కంభంపాడు జెడ్పీ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు రెండో విడత పాఠ్య పుస్తకాలు విద్యార్థులకు శనివారం అందజేశారు. ఎంఈఓ రాజశేఖర్, హెచ్ఎంలు ఆదిశేషు, రవికుమార్ పాల్గొన్నారు.

కాచవరంలో..

కాచవరం(ఇబ్రహీంపట్నం): కాచవరం, కేతనకొండ, జూపూడి ఎంపీపీ పాఠశాలల్లో ప్రభుత్వం పంపిణీ చేసిన సెమిస్టర్-2 పాఠ్యపుస్తకాలను శనివారం పంపిణీ చేశారు. కాచవరంలో ఎంపీటీసీ సభ్యుడు ఇగస్వామి, జూపూడిలో వైస్ ఎంపీపీ నాగబాలమ్మ, కేతనకొండలో పాఠశాల చైర్మన్ నూర్జహాన్ పంపిణీ చేశారు.

ఉన్నత విద్యనభ్యసించాలి

తోలుకోడు(మైలవరం): విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత విద్యనభ్యసించి సమాజంలో గుర్తింపు పొందాలని సర్పంచ్ ఓబులురెడ్డి దుర్గారెడ్డి తెలిపారు. మైలవరం మండలం తోలుకోడులోని ఎంపీయూపీ పాఠశాలలో ఒకటో తరగతి నుంచి ఏడో తరగతి విద్యార్థులకు శనివారం పుస్తకాలు పంపిణీ చేశారు.

సంక్షిప్త వార్తలు

దమ్ము చక్రాలతో తిరిగితే కఠిన చర్యలు

చాట్రాయి: రోడ్లపై దమ్ము చక్రాలతో ట్రాక్టర్లను నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై స్వామి తెలిపారు. ఆయన శనివారం విలేకరులతో మాట్లాడుతూ దమ్ము చక్రాలతో రోడ్లపై తిరగడం వలన లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన బీటీ రోడ్లు ధ్వంసం అవుతున్నాయని, అందువలన చక్రాలకు పట్టాలు తగిలించుకుని రోడ్లపై తిరగాలన్నారు.

మొక్కలతోనే మంచి ఆరోగ్యం

మునునూరు : ప్రతిచోటా మొక్కల పెంపకంతోనే పర్యావరణ సమతౌల్యం జరిగి సమస్త జీవరాశి మంచి ఆరోగ్యంతో వర్ధిల్లుతుందని నూజివీడు ఐసీడీఎస్ సీడీపీఓ నూరాని పేర్కొన్నారు. సూరేపల్లిలోని అంగన్వాడీ ప్రాంగణంలో పండ్ల మొక్కలు నాటే కార్యక్రమాన్ని శనివారం ఆమె ప్రారంభించారు. ఏసీడీపీఓ నాగేశ్వరి, ఐసీడీఎస్ సూపర్వైజర్లు ధనలక్ష్మి, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

విశ్రాంత జీవితం విజయవంతం కావాలి

మునునూరు: ఉద్యోగ బాధ్యతల అనంతర జీవితం విజయవంతంగా గడపాలని ఐసీడీఎస్ సీడీపీఓ నూరాని ఆకాంక్షించారు. ఇటీవల పదవీ విరమణ చేసిన సూరేపల్లి అంగన్వాడీ కార్యకర్త కంకట హన్నా, రాజు దంపతులను శనివారం ఆమె ఘనంగా సన్మానించి, జ్ఞాపికలను బహూకరించారు. ఏసీడీపీఓ నాగేశ్వరి, సూపర్వైజర్లు ధనలక్ష్మి, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

27న భూ సదస్సును జయప్రదం చేయాలి

మైలవరం: అస్సైన్డ్ భూముల ముసాయిదా చట్ట సవరణలో చేసిన మార్పులను వ్యతిరేకిస్తూ రైతు ఈ నెల 27న మైలవరంలో నిర్వహించనున్న అవాగాహనా సదస్సును జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కోట కల్యాణ్ కోరారు. మైలవరంలో ఇంటింటికీ తిరిగి కరపత్రాలను శనివారం పంపిణీ చేశారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

మైలవరం: విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలు చేరుకోవాలని వైస్ ఎంపీపీ షేక్ రహీమ్ పేర్కొన్నారు. మైలవరం 6వ వార్డులోని ఎంపీపీ పాఠశాలలో హెచ్ఎం గోపాల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సెమిస్టర్-2 పాఠ్య పుస్తకాలు శనివారం అందజేశారు. జెడ్పీటీసీ సభ్యుడు తిరుపతిరావు, పీఎంసీ చైర్మన్ ధనలక్ష్మి, వైస్ చైర్మన్ సరస్వతి పాల్గొన్నారు.



